RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 280 పేజీలు - 08 మంగళవారం 02 సెప్టెంబర్ 2025

## మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం




### కంటెయినర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

### ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,సెప్టెంబర్1:** మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున అడ్డాకుల మండలం కాటావరం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటెయినర్ లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా.. ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. బస్సు హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులను అఫ్రస్ ఉన్నిసా (70), హసన్ (35), ఎల్లమ్మ (45)గా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## ఎగువన వర్షాలతో భారీగా వరదలు

- మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశం




**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 01 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు మిగతా2లో...

## భారత్, రష్యాలది బలమైన స్నేహం

పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ




## విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు

### పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత

### చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు



**తొలి అక్షరం/అమరావతి,సెప్టెంబర్ 01 :** పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని మిగతా2లో...




## తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

### ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

### చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 01 :** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి మిగతా2లో...

## హైకోర్టులో మరోమారు కెసిఆర్‌కు చుక్కెదురు

### సిబిఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్ 01 :** హైకోర్టులో కెసిఆర్,హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది.కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు . కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. విచారణ జరిపిన మిగతా2లో...



## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

### మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు

### మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ

### కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 01 :** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మిగతా2లో...

## కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే...

- హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధాని హరీష్ రావు
- కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు
- ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 01 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

## వారు కోరినట్లే సిబిఐ విచారణ

- నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే
- పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్




**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 01 :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా మిగతా2లో...

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 :**

స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య, విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే

మిగతా2లో...



- 9 నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు
- సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా...

### పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు

### మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు



**తొలి అక్షరం/పాట్నా, సెప్టెంబర్ 01 :**ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు మిగతా2లో...

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

● పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

● షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 :**ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వరలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# ఎగువన వర్షాలతో భారీగా వరదలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్‌ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్‌ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్‌ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు- సాయికుమార్, ఊ÷ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడు కోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీల కతీతంగా ఓటె-య్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్ లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు- పలువురు ఎంపీలు హాజరయ్యారు. మాట్లాడిన రేవంత్.. సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదలైందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తుందని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ- చేస్తుందని విమర్శించారు. పీవీ, జైపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పనిచే శారని చెప్పారు. చంద్రబాబు,కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాల న్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగ, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.

# హైకోర్టులో మరోమారు కెసిఆర్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు- సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హమైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో సోమవారం అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు- వెల్లడించారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' పక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్‌ఐఆర్ పక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు. మనం ఆ హక్కును కోల్పోకూడదు.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే...

(మొదటి పేజీ తరువాయి)

అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# వారు కోరినట్లే సిబిఐ విచారణ

(మొదటి పేజీ తరువాయి)



హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటు-ంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# గిరిజన గ్రామాల్లో జ్వరాలు

**● జ్వరంతో బాధపడుతున్న తండవాసులు ● పీహెచ్‌సీ స్థాయిల్లో అందని వైద్య సేవలు ● ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్న జ్వర బాధితులు, ● అందుబాటులో లేని ఏఎన్ఎం, ఆశ వర్కర్లు**





**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 01:** నరసింహుల పేట.మండలంలోని గిరిజన గ్రామాల్లో జ్వరాలు ప్రబలాయి. గిరిజనులకు సరైన వైద్య సేవలు అందక మంచాన పడుతున్నారు. కొందరు నరసింహుల పేట ఉమ్మడి మండలాలకు. పీహెచ్‌సీకి వెళ్లినా వైద్య సిబ్బంది పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని పకీర తండా. మామోజీ తండా. చర్ల తండ గోల్ తండా. దుబ్బ తండ తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో తండాలలో గత గత ఐదు రోజుల నుండి వర్షాలు రావడంతో విశ్వజారాలు వస్తున్నాయని మండల ప్రజలు తండావాసులు ఆరోపిస్తున్నారు గ్రామాల్లో జ్వరాలతో గిరిజ నులు మంచాన పడ్డారు. గిరిజనులు జ్వరంతో పీహెచ్‌సీకి వచ్చినా వైద్య సిబ్బంది పరీక్షలు చేయడం లేదని బాధితులు వాపోతున్నారు. మందులు లేవంటూ ప్రైవేటు ఆస్పత్రులకు పంపుతున్నారని రెండు మండలాల ప్రజలు తండావాసులు చెందిన ఆరోపించారు. తాటిపూడి, వేలం బయలు, చింతలపాలెం, గ్రామాల్లో జ్వరాలు ప్రబలాయని గిరిజనులు తెలిపారు. పలువురు జ్వరాలతో బాధపడుతున్నారు. అయితే ప్రైవేటు వైద్యం చేసుకొనే స్థోమత లేక జ్వరాలతో ఇంటి వద్దే మంచాన పట్టారు. క్షేత్రస్థాయిలో జ్వర బాధితులకు సరైన వైద్య సేవలు అందడం లేదు. పీహెచ్‌సీకి వచ్చినా అదే పరిస్థితి ఉందని గిరిజనులు ఆరోపిస్తున్నారు. జ్వర బాధితులకు మలేరియా పరీక్షలు చేయడం లేదని వారంటున్నారు.**గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలి** గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సేవలు అందక గిరిజనులు ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి గ్రామంలో ప్రతి తండాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత మందులు అందించాలని పలు సంఘాల నాయకులు మండల ప్రజలు తండవాసులు కోరారు

# మండల కేంద్రంలో గ్రామసభ వివిధ శాఖల అధికారుల సమీక్ష సమావేశం

**● నెక్కొండ మండల కార్యదర్శి సదానందం**





**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో గ్రామసభ జరిగినది, గ్రామ సభలో వివిధ శాఖ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నెక్కొండ గ్రామసభలో పలు సమస్యలపై గ్రామ ప్రజలు అడిగారు. అడిగిన ప్రతి సమస్యకు నెక్కొండ కార్యదర్శి సదానందం సమాధానాలు ఇచ్చారు.ప్రియదర్శిని యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రగోతం రెడ్డి,నెక్కొండలో గ్రామ సభల్లో పలు సమస్యలపై అధికారులను అడిగారు అడిగిన సమస్యలు-అప్పలరావుపేట రోడ్డులో స్ట్రీట్ లైట్లు గురించి, -నెక్కొండ లో ఐరన్ పూల్స్ తీసివేయాలని,-చల్లా పాపిరెడ్డి ఇంటి నుంచి చార్ల సుదర్శన్ రెడ్డి ఇంటిదాకా పైపులైను వెయ్యాలని,-నెక్కొండ సూరియా థియేటర్ నుంచి వెళ్లే దారి గురించి కూడాఅడిగారు.అండర్ బ్రిడ్జి లో ఇసుక పేరుగా పోవడం గురించి కూడా అడిగారు.ఉపాధి హామీ కార్డు ఉంటే పండ్లతోటలు మరియు కోళ్ల షెడ్లు వేయడానికి అనుమతి ఇస్తానని,మన ఈవో చెప్పారు.ఎవరైనా రైతు ఉంటే వారు ఈ ఓ సార్ ను కలవవచ్చు.ఈ గ్రామ సభలో ప్రతి ఒక్కరు వారి వారి సమస్యలపై ఈవో సదానందం వారిని అడిగారు. సదానందం కూడా వాటికి పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.నెక్కొండ గ్రామసభలో పాల్గొన్నవారు చల్లారగోత్తమ రెడ్డి, నేతుల సారంగపాణి, కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి, తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, వనం ఏకాంతం,తోట సాంబయ్య,ఈదునూరి యాకయ్య,కమలాకర్ రెడ్డి,మాదారు చిన్న, మదర్ పెద్ద, రాపాక ఐలయ్య,మెరుగు ఐలయ్య,రేగుల కుమార్ లు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా

**● రైతులకు తక్షణమే యూరియా అందించాలి ● కన్నె కంటి వెంకటేశ్వర చారి మాజీ ఎంపీటీసీ సింగల్ విండో డైరెక్టర్ బిజెపి నాయకులు**



**తొలి అక్షరం/రావన్నపేట సెప్టెంబర్ 1:** రైతులకు యూరియా తక్షణమే అందించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ పాత బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి రామన్నపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించడం జరిగిందిలిఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చేయడం మూలాన యూరియా కొత్త తీవ్రంగా నెలకొందని ఇదే అదునుగా భావించి కొంతమంది వ్యాపారస్తులు యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తున్న మూలాన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతులకు సరిపర యురియాను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య కట్కూరి బిక్షపతి నకిరేకంటి సుదర్శన్ ఏలూరి రవి యాదాసు లక్ష్మణ్ డోగిపర్తి భాస్కర్ కడగంచి జంగయ్య గుండాల అంజయ్య గొరిగే బీరప్ప కానుకుంట్ల అంజయ్య గుంటోజు కృష్ణమాచారి కూనూరు సుధాకర్ రాజన్నగారి రమేష్ సురివి హరిబాబు మేడబోయిన ఉపేందర్ మందడి శ్రీధర్ రెడ్డి తాటిపాముల లింగస్వామి వడ్డేపల్లి శ్రీనివాస్ బూడిద కిరణ్ కర్నాటి నరేష్ నేత క్యాస సత్యనారాయణ చంద్రగిరి వెంకటేష్ హనుమంతరావు కాండూరి నరేష్ సంగిశెట్టి వేణు వనం వెంకటేశ పోశం రవి అక్కెనపల్లి రాము వెంకటరమణ నకిరేకంటి రవి వేముల శివ బొడిగ రాజు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన పిఆర్‌టియు ఉపాధ్యాయులు




**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 01:** సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ పీఆర్టీ యూటీఎస్ రాష్ట్ర సంఘ పక్షాన నిర్వహిస్తున్న మహాధర్నకు మండలం నుండి ఉద్యోగ,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరినట్లు పి ఆర్ టి యు మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్. ప్రధాన కార్యదర్శి సంజీవ మండల కేంద్రంలో జెండా ఊపి మాధర్నకు వెళ్లినట్లు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికి వర్తింప చేయాలని పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రభుత్వం, ఉన్నత విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్ ను రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశామని అన్నారు.సీపీఎస్ అంతం పీఆర్టీయూటీఎస్ పంతం అనే నినాదంతో 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ,ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని హైదరాబాద్ ఇందిరా పార్కులి వద్ద మహాధర్నాకు మండలం నుండి ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో మండల శాఖ పక్షాన బస్సును ఏర్పాటు చేసినట్లు ఉదయం 6:30 గంటలకు స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం నుండి బయలుదేరినట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి,ఏ.ఐ.యఫ్.టి.ఓ సెక్రెటరీ జనరల్ సి.యల్,రోజ్ విచ్చేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో పిఆర్టియు బాధ్యులు. హైదరాబాదు తరలి రా వెళ్లారు.

# నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలి

**● జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట నియోజకవర్గం లోనే ఏకైక రైల్వే స్టేషన్ ఉన్న మండలం. వరంగల్ జిల్లాలోని అతిపెద్ద మండలం నెక్కొండ అయినప్పటికీ నెక్కొండ పట్టణం మున్సిపాలిటీ కావడానికి, అన్ని అర్హతలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని, హైదరాబాదులో నేడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. గతంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రతిపాదనలు పంపిన నెక్కొండ పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయలేదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి ని ఒప్పించి ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరడం జరిగింది.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అన్ని దానాల కన్నా గొప్ప కార్యక్రమం

**● ఎలికట్ట గ్రామం అంబేద్కర్ యువజన మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ● అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం జి. అభినవ్**

**● అన్నదానం కన్నా మించింది మరొటి లేదు**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 01:** గణనాథుని నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద అభినవ దంపతులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈరోజు వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామ అభినవ సొంతంగా అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామ అభినవ మాట్లాడుతూ హైందవ సాంప్రదాయం ప్రకారం అన్ని దానాలలో కెల్లా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చాలా గొప్పదని పుణ్యమని, ఒక్క అన్నదానం మాత్రమే కడుపునిండా తిని ఇక చాలు అనే మాట వస్తుందని, ఒక్కపూట అన్నదానం వలన ప్రతి మనిషిలో శక్తి పెరిగి, శరీరం పునర్జీవమై తిరిగి నూతనంగా పనులు చేసుకోవడానికి శక్తి ఉత్పన్నమవుతుందని అన్నారు. కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అభినవ్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం పట్ల ఎలికట్ట గ్రామం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఎలికట్ట. మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, మాజీ సర్పంచ్ సాయి, భవాని మాత ఆలయ చైర్మన్ రాజు, బి రాజు, శివ, కృష్ణయ్య,యాదయ్య, శ్యామ్ కుమార్,రామస్వామి,యాదయ్య , బిక్షపతి, శ్రీకాంత్, వెంకటేష్, అభినవ్ వీర అభిమాని అఖిల్,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# నెక్కొండ మండల నూతన మండల విద్యాశాఖ అధికారి భూక్య రవి కుమార్.

**- బాధ్యతలను అప్పగించిన పదవి విరమణ ఎంఈఓ రత్నమాల.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నూతన మండల : విద్యాశాఖ అధికారి గా భూక్య రవికుమార్ నియమితులైనారు. వీరు ప్రస్తుతం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చంద్రుగొండ యందు పిజి హెచ్ ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. ఇంతకుముందు నెక్కొండ మండలం నోడల్ ఆఫీసర్ గా నియమించబడ్డారు. వీరి యొక్క ఫస్ట్ అపాయింట్మెంట్ 17. 10.2002 పి జి హెచ్ ఎం గా ప్రమోషన్, 31.1.2009న జరిగింది. నోడల్ ఆఫీసర్గా 21. 9. 2023న నియామకాలు జరిగినవి. ప్రస్తుతము మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఉన్న ఎంఈఓ వీ రత్నామాల పదవి విరమణ పొందడం జరిగింది.కావున ఆ స్థానంలో ఎఫ్ ఎ సి,ఎం ఈ ఓ గా రవికుమార్ ని నియమించడం జరిగింది.

# విశ్రాంత విఆర్ఓ ఇంట్లో వింత పుష్పాల చెట్టు



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోనికి పనికర లో విశ్రాంత వి ఆర్ ఓ ఇనుగాల ఉపేందర్ రెడ్డి ఇంట్లో రాఖి ఆకారంలో ఉన్న పుష్పాలు విరబూశాయి .దీంతో గ్రామంలోని ప్రజలు ఈ వింత పుష్పాన్ని వితంగా చూస్తున్నారు. ఈ పుష్పం పేరు తెలియదని ఉపేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. ఇది రాఖీ ఆకారంలో ఉండడంతో దీన్ని అందరూ రాఖీ పుష్పం అంటున్నారు.

# రేపటి ధర్నాకు సహకరిద్దాం.!

**- మోత్కులగూడ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జెట్ట రమేష్ పిలుపు.!**



**తొలి అక్షరం/ నందిగామ, సెప్టెంబర్ 01:** కాళేశ్వరంపైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా రేపు ధర్నాలకు పిలుపునివ్వడం జరిగిందని ఫరూక్ నగర్ మండలం మోత్కుల గూడ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు జెట్ట రమేష్ అన్నారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా మాట్లాడుతూ,,,రేపు జరగబోయే నిరసన కార్యక్రమాలలో గ్రామం నుండి బీఆర్ఎస్.శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గోని ధర్నాను రేవంతం చేయాలని కోరారు.

# వైభవంగా గణనాధుని నిమజ్జనం.!

**- హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,డైరెక్టర్,కమిషనర్ సునీత రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 01:** గత అయిదు రోజులుగా విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాధుడు విశేష పూజలందుకుని,సోమవారం నిమజ్జణానికి బయలుదేరారు.ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ లతో కళాశాల కరస్పాండెంట్ విశ్వనాధ్,ప్రిన్సిపల్ భవాని శంకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని బొబ్బిలి చెరువులో నిమజ్జనం కోసం తరలించారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కరుణాకర్ తో పాటు కళాశాల లెక్చరర్స్ రాఘవేందర్,రవీందర్,కృష్ణ,మున్సిపల్ నాయకులు,యువకులు తదితరులు ఉన్నారు.

## మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్.**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 1:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం కేంద్రంలో మహ్మద్ ఖన్నా (ఆర్టీవో ఏజెంట్)వారు నిర్వహించిన మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ మండలప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు చల్లా శ్రీపాల్ రెడ్డి, ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ సోమ సత్తి రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్,మెర్గు విజయ్, గంధం సుధాకర్, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి,వనం యాకంతం, తాళ్లపెల్లి భాస్కర్,తాళ్లపెల్లి చెన్నకేశవులు, నేతుల సారంగం, లైశెట్టి వినయ్,వడ్డే సంతోష్, కొత్త వాడసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కీలక నిర్ణయం.. డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** ఆర్టీసీ కీలక నిర్ణయం.. డ్రైవర్లు ఫోన్లు వాడకంపై నిషేధంతెలంగాణ రాష్ట్రంలో ప్రయాణికుల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. బస్సు నడిపే సమయంలో డ్రైవర్లు సెల్ ఫోన్లు వినియోగించడాన్ని నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు నేటి సెప్టెంబర్ 1 నుంచి పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయనుంది. ఎంపిక చేసిన 11 డిపోల పరిధిలో ఈ విధానం ప్రయోగాత్మకంగా అమలవుతుంది. గ్రేటర్ జోన్‌లోని ఫరూక్‌నగర్, కూకట్‌పల్లి డిపోలు ఈ జాబితాలో ఉన్నాయి.

## కప్పల నరసింహ మృతదేహానికి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం సిపిఐ శాఖ కార్యదర్శి కప్పల నరసింహ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా సహా కార్యదర్శి చెడే చంద్రయ్య, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు , మండల నాయకులు పాల్గొన్నారు.


## పింఛన్లు సకాలంలో ఇవ్వలేదని కొలనుపాకలో రాస్తారోకో



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం రోజున సకాలంలో పింఛన్లు ఇవ్వటం లేదని గ్రామంలోని రోడ్డుపైన పింఛన్ దారులు రాస్తారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీతా చేనేత బీడీ చేయూత పింఛనుదార్లు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట సేవలకు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు

- టెంపుల్ నిర్వాహకులను అప్రిషియేట్ చేసిన కెనడా ప్రధాని మార్క్ కార్నీ
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హర్షం



PRIME MINISTER · PREMIER MINISTRE

Message from the Prime Minister of Canada

It is with great honour that I send my warmest greetings to everyone at Sri Lakshmi Narasimha Swamy Kalyana Mahotsavam at the EY Centre in Ottawa.

Hindu Canadians make signficant contributions to Canada. They create more vibrancy in our diversity, enrich our cultural fabric, and truly form a valued part of our nation.

This event is an opportuntiy to appreciate your remarkable culture and to celebrate an important and sacred tradition. I hope that you are able to enjoy the deep significance of this event and that it brings you joy, bliss and self-fulfilment, and leaves you with more clarity, and feeling uplifted.

I would like to thank today's various incredible organizers and coordinators for their efforts to put this important event together. I also would like to thank each and everyone of you here for your participation. Your presence helps celebrate and strengthen the incredible Hindu spirit, traditions, and community we have in Canada.

Please accept my very best wishes for an enjoyable event.

Ottawa
2025

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం తెలంగాణలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ సేవలకు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు లభించింది. కెనడాలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో భక్తులకు అందుతున్న సేవలపై టెంపుల్ బోర్డును కెనడా ప్రధాని మార్క్ కార్నీ అప్రిషియేట్ చేశారు. ఈ మేరకు ఆదివారం యాదగిరిగుట్ట టెంపుల్ కు ఆయన రాసిన లేఖ చేరింది. కెనడాలోని ఒట్టవా నగరంలో గల లక్ష్మీ నరసింహ దేవాలయంలో ఇటీవల జరిగిన స్వామి వారి కళ్యాణం జరిగిన తీరుతెన్నులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్వామి వారి కళ్యాణంగా చాలా ఘనం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా హిందూ సంస్కృతిలోని విభిన్నత... ఆధ్యాత్మికత, ఐక్యతను ప్రశంసించారు. కెనడాలోని హిందూ భక్తులను ఐక్యంగా చేస్తూ దైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వర్తిస్తున్న ఆర్గనైజర్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కాగా, కెనడా ప్రధాని మార్క్ కార్నీ లేఖపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ ఈవో వెంకటరావు హర్షం వ్యక్తం చేశారు. స్వామి వారి సేవలను రానున్న రోజుల్లో మరింత భక్తులకు అందజేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## తెలంగాణా తల్లి విగ్రహానికీ బస్వాపురం జలాశయం నీటితో అభిషేకం

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యేలు,రాష్ట్ర నాయకులు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భాగమైన బస్వపురంలోని నీటితో అభిషేకం మరియు మోటార్ సైకిల్ వాహనాలతో ర్యాలీగా వెళ్లి కాళేశ్వరంపై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించడంపై భువనగిరి చౌరస్తాలో ధర్నాకు దిగిన బిఆర్ఎస్ సైనికులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు సహచర మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్వీ నాయకుడు తుంగ బాలు,ఆలేరు భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ మీద దుష్ప్రచారాలు చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయునీపై ఫిర్యాదు

- చేసిన బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్
- జిల్లా జాయింట్ కలెక్టర్‌కి ఫిర్యాదు అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ కి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మీద బిజెపి, ఆర్ఎస్ఎస్ మీద సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారాలు చేస్తున్నటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయునిపై సోమవారం రోజు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో రామన్న పేటకు సంబంధించినటువంటి ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్ అనిల్ కుమార్ రాజకీయ పార్టీతో కలిసి కార్యక్రమాలు చేస్తూ దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీ మీద స్వచ్ఛంద సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ను కించపరుస్తూ తన యొక్క సామాజిక మాధ్యమంలో భారత ప్రధానికి వ్యతిరేకంగా పోస్టులు చేస్తూ పెడుతూ ఉన్న అట్లాంటి వ్యక్తి నేడు ఉత్తమ ఉపాధ్యాయునిగా దరఖాస్తు చేసుకోవడం సిగ్గు చేడుగా భావించి ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం నుంచి సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన భాస్కర్ రావు వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారుస్వామి, మేకల పాండు,కత్తుల శంకర్, బాటు క్రాంతి, ప్రవీణ్ , మంగు ,నర్సింగ్, కనుకుంట్ల రమేష్ రావు,రావుల సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

## బై బై గణేశ...అంటూ పిల్లల గణేష్ శోభాయాత్ర




**తొలి అక్షరం /యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలకు కొలువుదీరినా బొజ్జ గణపయ్య భక్తిశ్రద్ధలతో మూడు రోజులపాటు పూజలందుకున్న గల్లీ గణ నాథుడు ఆదివారం రాత్రి గణేష్ నిమజ్జనాన్ని చిన్నారులు భక్తిశ్రద్ధలతో డప్పు సప్పుల్లతో చిన్నారులు ఘనంగా చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నందు, లింగం,భాను,శివ,బాలశివా, మల్లేష్ ,సాత్విక్ ,యశ్వత్, సాయితీయి,భవిష్యయా, లాస్య, సాత్విక్,శుద్ధికుశ, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు భూషిపాక పద్మ కుటుంబ సభ్యులకు బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య బియ్యం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుబావి గూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా భూషిపాక పద్మ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య నిరుపేద కుటుంబానికి 50కిలోల బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోదుబావి గూడెం కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు భూషిపాక ఉప్పలయ్య,మండల నాయకులు వట్టేపు శ్రీనివాస్,గ్రామనాయకులు నాతి కృష్ణ,బత్తిని చంద్రయ్య, కవిడే మల్లేష్ భూషిగంపల లక్ష్మయ్య,బబ్బురి కిష్టయ్య, వంగల రాములు, భూషిగంపల నాగ మల్లయ్య, యూత్ నాయకులు బత్తిని నవీన్, భూషిగంపల సంజీవ, చెన్నూరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- ఇండ్లు శిదిలావస్థలో ఉండి, నిరాశ్రాయులైన పేదలకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి: సిపిఎం






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** గ్రామాలలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామాలలో గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆత్మకూరు(ఎం)మండల తహిశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహిశీల్దార్ లావణ్యకి సిపిఎం పార్టీ ఆత్మకూరు(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా కూరుస్తున్న వర్షాలకు గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు దెబ్బతిన్నాయని,అనేక మంది ఇండ్లు కూలి నిరాశ్రయులు అయ్యారని,ఇప్పటికి శిదిలావస్థకు చేరిన ఇండ్లలో పేదలు నివాసిస్తున్నారని అన్నారు. అర్హులందరికీ పెన్షన్లు,రేషన్ కార్డులు,ఇంటి స్థలం,ఇండ్లు,గృహజ్యోతి, ఆత్మీయ భరోసా బీమా కల్పించాలి. రాజీవ్ యువ వికాస పథకం అర్హులందరికీ ఇవ్వాలి. 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్లు ఇవ్వాలి. వచ్చేలా చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధ న్,వి గోపాల్ రెడ్డి,నాయిని రామిరెడ్డి,మరిపెల్లి మల్లయ్య, భాషాబోయిన రాములు,నాయిని యాదిరెడ్డి,కొమ్ము ఎల్లయ్య, నాయని పుల్లారెడ్డి, నార్కట్పల్లి మల్లయ్య,తుమ్మల సత్యనారాయణ రెడ్డి,సామ శ్రీనివాస్ రెడ్డి,వేముల భాగ్యమ్మ, వనం అండాలు,గంధమల్ల రజిత, ఎండి అలిస్ట్ బేగం,ఎండి ఇసుబ్బి, గర్దాస్ లింగయ్య,రచ్చ రమేష్, కూరెళ్ల నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు నుండి కాపాడే వరద కాలువ నిర్మాణం చేపట్టాలి

**ఆలేరు మున్సిపాలిటీలోని కుమ్మరివాడ, రంగనాయక వీధి ప్రాంతాలని వరద ముంపు నుండి కాపాడాలి: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ సోమవారం రోజున పట్టణంలోని కుమ్మరి వాడ, రంగనాయక వీధిలో వరద ముంపు నుండి కాపాడే పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడివరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇగ్బాల్ మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీలోని రంగనాయక వీధి కుమ్మరివాడకు సంబంధించిన అనేక కాలనీలు ప్రతి సంవత్సరం ఇండ్లలోకి వరద నీరు వచ్చి మోకాలిలోతు నీరు నిలుస్తుందని దీనికి శాశ్వత పరిష్కారంగా గతంలో పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడి వరకు రెండు కోట్ల రూపాయల అంచనాలతో వరద కాలువ నిర్మిస్తామని శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని ఈ ప్రాంతంలోని ప్రజలు వర్షాకాలంలో అనేక బాధలు పడుతున్నప్పటికీ పాలకులు నిర్లక్ష్యం వీడడం లేదని వరద కాలువ నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. నూతన ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రజా సమస్యలను పరిష్కరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని అన్నారు. ఆలేరు మున్సిపాలిటీ నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ ఈ మున్సిపాలిటీలో అనేక సమస్యలు తీష్ట వేశాయని ఆలేరు పాత పట్టణముగా పేరుగాంచిన కుమ్మరివాడ రంగనాయక వీధి పెద్దమ్మ గుడి ప్రాంతాల్లో అనేక సమస్యలు ఉన్నాయని వీటిని పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. పాత గ్రామ పంచాయతీ స్థానంలో మున్సిపల్ కి కొత్త భవనం నిర్మిస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు నూతన భవనం ఊసే లేదని వెంటనే ఆలేరు మున్సిపాలిటీకి నూతన మున్సిపల్ భవనం పాత గ్రామ పంచాయతీ భవనం ప్రాంతంలోనే నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్ ,మోరీగాడి అశోక్ ,ఎండి ఖలీల్ ,మోరీగాడి అంజయ్య, బర్ల సిద్ధులు,తదితరులు పాల్గొన్నారు.



## పల్లెర్ల జిపఉపాకు కుర్చీలు ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఐడి కార్డులు అందచేత

● దాతలు సామ లత నల్లారెడ్డి, విశ్రాంత హెచ్చ్ఎం సోలిపురం ప్రతాప రెడ్డి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు 10,000 రూ,, ల విలువైన ఐడీ కార్డులు, ఆరు కుర్చీలు, ఉపాధ్యాయులకు ఐడికార్డులను గ్రామపెద్దలు సామ లత నల్లారెడ్డి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు అందజేయడం జరిగింది మరియు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సోలిపురం ప్రతాపరెడ్డి 5000 రూ,,ల విలువ గల క్రీడా బహుమతులకు ఆర్థిక సహకారాలు అందించడం జరిగింది. వారి యొక్క దాతృత్వ గుణానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కే శ్రీనివాస్ రావు వారిని పాఠశాలలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు లోడి సుమిత్ర, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## పలు కుటుంబాలను పరామర్శించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సోమవారం రోజున పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ పార్టీ టౌన్ జనరల్ సెక్రటరీ పాకంటి శ్రీనివాస్ ని వారి నివాసంలో పరామర్శించారు. సోషల్ మీడియా నాయకులు కటకం బాలరాజుని వారి నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,రమణ రెడ్డి,పతి వెంకటేష్,బేతి రాములు,ప్రశాంత్, జమాల్,తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అవినీతి జరిగింది: కవిత నిజం మాట్లాడింది:ఎంఏ ఎజాజ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ చేసిన విమర్శలు నిజమేనని ఆలేరు మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఇజాజ్ అన్నారు. సోమవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత సోమవారం నాడు హైదరాబాదులో ప్రెస్ పెట్టి మరి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారు. దీనికి బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్, కేటీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలి. అసెంబ్లీకి రావాలి నిజా నిజాలు మాట్లాడి ప్రతిపక్ష నేతగా ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ అవినీతిలో హరీష్ రావు,సంతోష్ రావు,కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డి, తన తండ్రి (కేసీఆర్),కేటీఆర్ కు మరకలు అంటించారని చెప్పడం నిదర్శనం అన్నారు. సిబిఐ ఎంక్వయిరీకి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఆ ఎంక్వయిరీ రావడానికి ఎన్ని రోజులు పడుతుంది కానీ సొంత కూతురు కవిత అవినీతి జరిగింది నిజమే అని చెప్పడం కాంగ్రెస్ పార్టీ చేసిన విమర్శల్లో నిజాయితీ ఉందని నిర్ధారణ అయింది అన్నారు. హరీష్ రావుని సంతోష్ రావులను కాపాడేందుకు కేటీఆర్ కవితని బలి తీసుకుంటారని చెప్పారు. పెద్దమనిషి కేసీఆర్ ఇప్పటికైనా అసెంబ్లీకి వచ్చి నిజాలు చెప్పి గౌరవం దక్కించుకోవాలన్నారు. కాళేశ్వరం జరిగిన అవినీతి డబ్బులు రాష్ట్రంలోని ఇల్లు లేని పేదలకు ఇస్తే ఆ పది సంవత్సరాల్లో ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండేది అన్నారు. అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించారు బిఆర్ఎస్ నాయకులు. నెలకు 2000 కోట్లు వడ్డీలే చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రజలు ఇప్పటికైనా నిజాలు తెలిసాయి కాబట్టి బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా లేవకుండా చేయాలన్నారు.

## కాళేశ్వరంపై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలి

● పంతాలు కాదు ప్రజల పక్షాన నిలవాలి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని రూ. లక్ష కోట్లు గంగలో పోశారని , ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలోని కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేసి అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన, కేసీఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా జిల్లా కార్యాలయం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో జిల్లా కేంద్రంలో తిరుగుతూ నిరసన తెలిపారు. అనంతరం ప్రిన్స్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టి నిరసన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, పైళ్ళ శేఖర్ రెడ్డి , బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు మరియు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## గుండ్లగూడెం కుమ్మర సంఘం ఎన్నిక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆలేరు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్, జివికపల్లి సత్యనారాయణ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సమావేశంలో గుండ్ల గూడెం గ్రామశాఖ నూతన కమిటీలో గ్రామశాఖ అధ్యక్షునిగా గంగాధరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గంగాధరి వేణులను ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరులంతా ఏకం కావాలని ఐక్యతతో ముందుకు సాగినట్లయితే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా మన కుల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధరి సత్తయ్య, గంగాధరి మహేందర్, సాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్, గంగాధరి శ్రావణ్ కుమార్, పటేల్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు తాడూరి గణేష్, తాడూరి సంపత్, టంగుటూరు గ్రామ శాఖ అధ్యక్షుడు నిడిగొండ ఆంజనేయులు, నిడిగొండ సత్యనారాయణ, మత్రిపల్లి దేవేందర్, గంగాధరి ఇస్తారి,గంగాధరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర

● ఏకదంతా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలో ఏకదంతా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ఏకదంతా యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఏకదంతా యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు గణేశుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గణేశుని లడ్డు, చెల్లా వేలంపాట నిర్వహించారు. అనంతరం లడ్డు, పులిహోర ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకలకు కొలువుదీరినా బొజ్జ గణపయ్య మూడు రోజులపాటు పూజలందుకున్న ఏకదంత్ యూత్ గణ నాథుడు ఆదివారం రాత్రి బొజ్జ గణపయ్య శోభాయాత్రను కన్నుల పండువగా భక్తిశ్రద్ధలతో డప్పులతో చప్పట్లతో గణపయ్యను చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా డి.అశోక్ గణపయ్య శోభాయాత్రను సందర్శించి గణేషుని వద్ద కొబ్బరి కాయ కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా శోభయాత్రను నిర్వహించుకోవాలని ఏకదంతా యూత్ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు. ఎలాంటి ఘటనలు జరగకుండా చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జనం చేయాలని ఈత రానివారు చిన్నపిల్లలు చేరువు వద్దకు వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకదంతా యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణ కార్యక్రమం






**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 1:** రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజానికం అందరి మాట – మన నియోజకవర్గాన్ని మనం సాధించుకుం ధామని సంతకాల సేకరణలో ఉత్సాహంగా పాల్గోన్నారని నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు పోతరాజు శంకరయ్య, అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య అన్నారు, ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఎస్కే చాంద్, ఎర్ర రమేష్ గౌడ్, వర్కాల గోపాల్ లు మాట్లాడుతూ ఈరోజు నియోజకవర్గ సాధన కోసం సంతకాల సేకరణ లో మండల ప్రజానికం అందరు విద్యార్థులు , యువతీ యువకులు, రైతులు, మహిళలు, అఖిలపక్ష నాయకులు 500 మంది వరకు సంతకాల సేకరణ లో పాల్గొన్నారని, ప్రతి ఒక్కరి నోట నియోజకవర్గం కావాలని, సాధించుకోవాలనె తపన ఉందని వారు అన్నారు, సంతకాల సేకరణలో నకిరెకంటి మొగులయ్య మధుకర్ రెడ్డి, పరిటాల రవి, గంగాపురం యాదయ్య, కూనూరు కృష్ణ, బండెల అశోక్, కన్నె కంటి.వెంకటేశ్వరా చారి, బత్తుల సత్తయ్య, యాదాసు లక్ష్మణ్, జెట్టి శివ ప్రసాద్, గడ్డం యాదగిరి, నోముల శంకర్, బొక్క మాధవ్ రెడ్డి, బొడ్డు శంకరయ్య, పెండెం రవీందర్, నర్సింహ్మా చారి, బోగారం మాజీ ఉపసర్పంచ్ ఇమామ్, మేడి మల్లేష్, గురుకు బిక్షం, నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు..

## మిర్యాలగూడలో భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు



**తొలి అక్షరం/ మిర్యాలగూడ/సెప్టెంబర్ 1:** కాళేశ్వరం పైన వేసిన కమిషన్ రిపోర్ట్ మీద అసెంబ్లీలో జరిగిన చర్చల్లో ప్రతిపక్షాల గొంతు నొక్కి కేటీఆర్, హరీష్ రావు లను మాట్లాడ నీయకపోవడంపై అదే విధంగా తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ పై లేని పోనీ అబాండం మోపి కాళేశ్వరంపై జరుగుతున్న కేసును సిబిఐ అప్పజెప్పడం పైకి తీవ్రంగా ఖండించడం మిర్యాలగూడ బారాస శ్రేణులు మిర్యాలగూడ టౌన్ రెడ్డి కాలనీ పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన కార్యక్రమము పార్టీ అధిష్టానం పిలుపునిచ్చింది. దీనికి గాను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు సూచన మేరకు మాజీ ఎమ్మెల్యే, మాజీ అగ్రో చైర్మన్ తిప్పన విజయ స్వామి రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా తిప్పన వ విజయ్ సింహ రెడ్డి మాట్లాడుతూ ఆర్ దశాబ్దాల కలాం సహకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి డిఆర్ఎస్ అధినేత కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా రాష్ట్ర అవతల అనంతరం ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో వృద్ధి చేశారు.



## రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డిని పరామర్శించిన కేహేచ్చ్ఆర్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం చామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ఆనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరి ఆరోగ్యం కుదుటపడిన తర్వాత హైదరాబాదు లో నివాసానికి చేరిన విషయం తెలుసుకుని సోమవారం రోజున వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన కేహేచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి. వీరివెంటా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం తాజామాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## వీబీకే పై చర్య తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో శ్రీనిధి, సంఘబంధ%ం నుండి లోన్ తీసుకున్న సభ్యులు ఒక లక్షకి 4000రూ,,లు చొప్పున నెల నెల వాయిదాలు వీబీకే ఉప్పల విజయకు చెల్లిస్తుండగా తను 2300 రూ,,లు జమ చేసిందని మిగతా సొమ్ము తమ సొంత ప్రయోజనాలకు వాడుకుని మమ్మల్ని మోసం చేసిందని ఆమెపై తగు చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో పిర్యాదు చేసిన కూరెళ్ళ మహిళ సంఘాల సభ్యులు.

## స్థానిక సమస్యలపై మాట్లాడిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు స్థానిక సమస్యలపై మాట్లాడిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, పడమటి జగన్మోహన్ రెడ్డి,వేముల అశోక్, చందుపట్ల వెంకటేశ్వరరావు, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేలు ఇవ్వాలి



**తొలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 1:** ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40,వేల చొప్పున ఆర్థిక సాయం చేయాలని బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బిజెపి నాయకులతో కలిసి మండల పరిధిలోని ఎల్లాపూర్, గాంధారి పల్లి కొత్తపల్లి ఆరేపల్లి ముద్దాపూర్, రామతీర్థ మల్లంపేట, కొత్త లింగయ్య పల్లి, చికోడ్, కొంపల్లి నార్సింగి ,బాచారం ,కొడపాక గ్రామాలలో పర్యటించి పంటల పరిస్థితి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నామమాత్రంగా చేసి చేతులు దులుపుతున్నారని విమర్శించారు. వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించకుంటే రైతులతో తాసిల్ కార్యాలయం ముట్టడిస్తామని పేర్కొన్నారు. జిల్లా నాయకులు బికొండ రాములు , శంకరన్న , శ్రీరామ్ నరేష్, మెట్టు దుర్గాప్రసాద్, నాగేష్ దుర్గేష్ మల్లేష్ ప్రభు యేసు తోపాటు రైతులు రైతులు ఉన్నారు.

## సలుకునూర్ అంగన్వాడి కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం

### - ఆటపాటల విద్య - అంగన్వాడి విద్య : దామరచర్ల ప్రాజెక్టు సిడిపివో చంద్రకళ



**తొలి అక్షరం/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 1:** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం ECCE డే( ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్) కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ 3 -6 ఇయర్స్ పిల్లలను అంగన్వాడి కేంద్రమునకు పంపించాలని తల్లులకు తెలియజేయడం జరిగింది .పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య అక్షరాలు అంకెలు యూకేజీ ఎల్కేజీ, పాఠాలు నేర్పిస్తారని తల్లులకు తెలియజేసినారు.మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ , హెడ్మాస్టర్ వెంకన్న , సూపర్వైజర్ రజిని, అంగన్వాడీ టీచర్స్ సంజాత, జ్యోతి, ఆయా సత్యవతి ,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## రామన్నపేట నియోజకవర్గం సాధించి తీరుతాం

### రామన్నపేటలో వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు చేసి తీరుతాం

### డాక్టర్ నకిరేకంటి అశోక్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 1:** రామన్నపేట నియోజకవర్గం తప్పకుండా ఏర్పాటు చేయాలని ఈ నియోజకవర్గంలో ఎంతోమంది గొప్ప నాయకులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని మాజీ మంత్రి యాదవ ముద్దుబిడ్డ కొమ్ము పాపయ్య యాదవ్ ఈ ప్రాంతాన్ని ముందుకు నడిపాడని మాజీ మంత్రి.ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి రామన్నపేట నియోజకవర్గాన్ని 1970 దశకంలో లోనే రాష్ట్రంలో గొప్ప పేరు తెచ్చిన చరిత్ర తర్వాత కాలంలో గుర్రం యాదగిరి రెడ్డి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలు చేస్తూఅభివృద్ధి పథంలో నడిపించిన చరిత్రని తర్వాత కాలంలో ఈ ప్రాంత దౌర్భాగ్యం ఏమిటో కానీ డిలిమిటేషన్లో నకిరేకల్ నియోజకవర్గంలో కలవడం ద్వారా ఈ ప్రాంతానికి ఉన్న అన్ని రకాల ఆఫీసులు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడం మారుమూల ప్రాంతంలో ఉండడం ద్వారా పాలకులు గత 20 సంవత్సరాల నుంచి అభివృద్ధి చేయడంలో చిన్న చూపు చూడడం వలన ఈ ప్రాంత ప్రజలు మా నియోజకవర్గ మాకు ఏర్పాటు చేయాలనిముందుకురావడం ఈ ప్రాంతంలో వంద పడకల హాస్పిటల్ సాధించి తీరుతామని తెలిపినారు

## ప్రశాంత వాతావరణంలో నిమర్జనాలు జరపాలి

**తొలి అక్షరం/పాపన్నపేట సెప్టెంబర్ 01:** ప్రశాంత వాతావరణం లో గణేష్ నిమర్జనాలు జరపాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుతం చెరువులు, కంటలు నిండుగా ఉన్నందునా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నపిల్లలను చెరువులు, కుంటలు వద్దకు తీసుకువెళ్లవద్దన్నారు.నిమజ్జనం చేసే సమయంలో చెరువులు, కుంటల్లో లోతుగా ఉన్న ప్రదేశాలకు వెళ్లవద్దన్నారు.కండీషన్ లో ఉన్న వాహనాలను మాత్రమే నిమర్జనాలకు వినియోగించాలన్నారు. అనుభవజ్ఞులైన, లైసెన్స్ పొందిన డ్రైవర్లతో వాహనం నడిపించాలని సూచించారు.డీజే సౌండ్లకు అనుమతి లేదన్నారు.నిబంధనలు పాటిస్తూ చీకటి పడేలోపు ప్రశాంతంగా గణేష్ శోభాయాత్ర, నిమర్జనం నిర్వహించాలన్నారు.



# అసెంబ్లీలో 42% బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మమైన విజయం

- బీసీ రిజర్వేషన్లపై బిజెపి బీఆర్ఎస్ గల్లీలో సైసై ఢిల్లీలో నైనై
- బీసీ బిల్లుతో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచింది
- డిక్లరేషన్ ఒకటే కాదు డెడికేషన్ కూడా ఉండాలి
- సామాజిక న్యాయ సూత్రానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి,బి ప్రభాకర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** తెలంగాణ అసెంబ్లీలో స్థానిక సంస్థల ఎన్నికలతో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో జనాభా ప్రాత్పాదికన బీసీలకు 42% రిజర్వేషన్ అవకాశాలు కల్పించడం కోసం బీసీ బిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక విజయమని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు.అసెంబ్లీలో బీసీ బిల్ ఆమోదం తెలపడంతో జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,టీవీ శ్రీనివాస్,పోత్నక్ ప్రమోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీలు బీసీ బిల్లుపై గల్లీలో జై కొడుకుతూ ఢిల్లీలో బిల్లుకు మద్దతు తెలపడం లేదని ఆరోపించారు. అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం బీసీలకు ఒక వరం అని అన్నారు.బీసీల అభివృద్ధి సంక్షేమం కోసం సామాజిక న్యాయ సూత్రాలకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అన్నారు.కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లు అయ్యిందని అన్నారు. కెసిఆర్ బీసీల వ్యతిరేకని తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు ఒక నియంత పాలన లాగా నడిపారని, బీసీలకు 33 శాతం రిజర్వేషన్లను 23% రిజర్వేషన్లుగా మార్చి మరణ శాసనం రాశారని అన్నారు.మేధావుల సూచనల మేరకు కుల గణన చేపట్టి దేశానికే తెలంగాణ రాష్ట్రము రోల్ మోడల్ గా నిలిచిందని అన్నారు.బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లు ముస్లింలను చేర్చారని సాకుతో బీసీల వ్యతిరేకిగా మారిందని టీఆర్ఎస్ బిజెపి పార్టీల బీసీ వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని



కోరారు. 42 శాతం బీసీ బిల్లు ఆమోదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలంతా సంబరాలు జరుపుకుంటున్నారని రాహుల్ గాంధీ పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లపై చేసిన పోరాటం అమోఘం అన్నారు. బీసీ బిల్లుతో రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,బీసీల హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. బిల్లుకు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద బాణా సంచాలు కాల్చి స్వీట్ పంపించేసి సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు,మార్కెట్ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్,మాజీ కౌన్సిలర్ సలావుద్దీన్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ సోమ రవీందర్ రెడ్డి, నల్లమాస రవి,బోనగిరి పట్టణ అధ్యక్షులు సేవాదళ్ డాకూర్ ప్రకాష్,గుమ్మడిల రమేష్, మండల నాయకులు సిరికొండ శివకుమార్, బట్టు సందీప్, జిల్లా కార్యదర్శి నుంచు నాగయ్య, ఎడ్ల శ్రీనివాస్,ఎండి తాయారు,మాజీ సర్పంచులు ఎంపిటిసిలు మోహన్ బాబు,ఎనగండ్ల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులను అరికట్టాలి, కలెక్టరేట్ ముందు ధర్నా

- వైద్య సమస్యలను పరిష్కరించాలి
- ప్రైవేటు వైద్య దోపిడిని నివారించాలి
- ప్రభుత్వ వైద్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలి
- ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)
- తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 01:** ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టడం జరిగింది.ముఖ్య అతిథులుగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొని మాట్లాడారు.వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు.వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వెంటనే గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసీలు,గిరిజనులు, అమాయక పేద ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. వెంటనే దోమతెరలను పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్నాయన్నారు. మండల కేంద్రాలలో 24 గంటల వైద్య సదుపాయం 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ దశల వారీ ఆందోళనా కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా అధ్యక్షులు మారుజొాడు సిద్దేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు వడ్లకొండ నాగరాజు, కుండే బీరయ్య, పగడాల శివ, నాయకులు పోతగల నరసింహ, సుంచు రాములు,బత్తిని ఉదయ్, పి సతీష్ ,బి భాస్కర్ యాదయ్య, నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### ప్రజలు గ్రీవిన్స్ లో పలు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని...స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో..





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 1:** సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. దంతాలపల్లి మండలం, పెద్దముప్పారం గ్రామంకు చెందిన కొండ యాకమ్మ తన ఆధార్ కార్డు నెంబర్ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తప్పుగా పడినదని సవరణ చేయాలని కోరారు.సీరోలు మండలం, కాంపెల్లి గ్రామానికి చెందిన రాంపెల్లి రవి తను మన ఊరు - మన బడి క్రింద రెండు సంవత్సరాల క్రితం ఎలక్ట్రికల్ పని చేసినానని అట్టి పనికి సంబంధించి ఇప్పటివరకు ఎం.బి రికార్డు కాలేదని కావున అట్టి పనిని ఎంక్వరీ చేసి అట్టి పనిని ఎం.బి లో రికార్డ్ చేయగలరని కోరారు.నెల్లికుదురు మండలం, నైనాల గ్రామానికి చెందిన నాయిని శ్రీపాల్ రెడ్డి తను దీర్ఘకాలిక జబ్బుతో బాధపడుతున్నానని, తనకు వృద్ధ్యాప్య పించను ఇప్పించగలరని కోరారు.తొర్రూరు మండలం, బంజార నగర్ కు చెందిన దారావత్ శ్రీను నాయక్ తన తండ్రి పేరు మీద ఉన్న ఇంటి నెంబర్ ను తన పేరు మీదకు మార్చాలని కోరారు.వివిధ సమస్యలతో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించి(133) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, డి.సి.ఓ వేంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, సర్వే ల్యా%శీ%డ్ అధికారి నరసింహ మూర్తి, డి.పి.ఓ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం,జిల్లా ఉపాధి అధికారి రజిత, మెప్మా అధికారి విజయ, ఎల్.డి.యం యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్,,భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలు జయప్రదం చేయండి: గునుగంటి మోహన్



**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 01:** నరసింహుల పేట మండల కేంద్రంలో 11 వ తారీకు జిల్లా మహాసభ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం మండలంలో ఉన్నటువంటి బిల్డింగ్ రంగం కార్మికులు ఈరోజు ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు గునిగంటి మోహన్ గౌరవ సలహాదారు సురనేని మల్లయ్య అధ్యక్షులు ఎండి ఉస్మాన్ హలీ మండల కార్యదర్శి పొనుగోటి యాదగిరి కోశాధికారి డప్పు కాటి అశోక్ ముఖ్య అతిథులుగా బిల్డింగ్ రంగం ప్రధాన కార్యదర్శి తడబోయిన శ్రీశైలం గారు ఎన్నికను నిర్వహిస్తూ కార్మికుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహాసభలు గత మూడు సంవత్సరాల కాలం నుండి నిర్వహించినటువంటి ఉద్యమాలు పోరాటాలు సాధించిన విజయాలను సమీక్షించుకొని తిరిగి వచ్చే మూడు సంవత్సరాలకు డిమాండ్స్ ను రూపొందించడం కోసం ఈ మండలంలో ఉన్నటువంటి స్థానిక సమస్యలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ప్రభుత్వం కార్మిక వర్గం పై నిర్లక్ష్య వైఖరిగా వ్యవహరిస్తున్న తీరు కార్మిక చట్టాలు రద్దయిన వాటిని తిరిగి పునరుద్ధరించేంతవరకు కార్మిక వర్గం పోరాటానికి సమానత్వం చేయడం కోసం ఈ మహాసభల నిర్వహణ జరుగుతా ఉంది ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం ఈ మహాసభ ఆహ్వాన కమిటీ లోపల విజయాకర్ సురనేని మధు ఇసంపెల్లి యాకన్న దొంతు సత్తయ్య నీలం సత్యం మిడతపల్లి ఉప్పలయ్య షాబుద్దీన్ మాలోత్ రాజేష్ వీరందరూ వివిధ కమిటీల్లో భాగస్వాములు అవుతూ ఈ మహాసభలను జయప్రదం అవ్వడానికి కరపత్రాలు అలంకరణ మొత్తం మహాసభ జయప్రదం లో భాగస్వాములు కావాల్సిందిగా మొత్తం కార్మిక వర్గానికి పిలుపునిస్తూ వారందరినీ సమయత్వం చేయడానికి ఈ రోజు ఈ సమావేశం జరిగింది ఈ సమావేశ అధ్యక్షులు సిఐటియు మండల అధ్యక్షులు సురనేని మల్లయ్య అధ్యక్షతన జరిగింది

# కెసిఆర్ అసెంబ్లీకి వస్తే కాంగ్రెస్ పెద్దలు పారిపోవడం ఖాయం: కరుణాకర్ రెడ్డి



**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 1:** అసెంబ్లీలో ఒక్క హరీష్ రావుకు సమాధానం చెప్పలేని కాంగ్రెస్ పెద్దలు కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పారిపోవడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు, సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించిన బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అనతి కాలంలోనే ప్రాజెక్టును నిర్మించి వృధాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి తెలంగాణ బీడు భూములను పంట పొలాలుగా మార్చిన బిఆర్ఎస్ పార్టీ అసభ్యకరంగా మాట్లాడడం తగదు అని అన్నారు, గత అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ఆరూ గ్యారంటీ లను అమలు చేయకపోగా వాటిని కప్పిపుచ్చడానికి బిఆర్ఎస్ పార్టీ పై బురద జల్లుతూ కాలం వెళ్లపుచ్చుతున్నారని అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టుకు చిన్నచిన్న పగుళ్లు వస్తే వాటిని పునరుద్ధరించి రైతులకు నీళ్లు అందించాలి కానీ దానిపైన పెద్ద చర్చ పెట్టి బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను బదనానం చేయడం తగదని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ప్రజలు చూస్తున్నారాని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, కట్ట మల్లేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్,కాట్రగడ్డ రాజగోపాల్, తంగేళ్ల సైదిరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణంలో..! షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి మోస పోవద్దు..!

● పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి..!




**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 01:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పై చాలా కాలంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశామని గత ప్రభుత్వం 2014 ఎన్నికల తర్వాత వచ్చిన ప్రతి ఎన్నికల సమయంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారని కానీ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టలేకపోయారని రాఘవాచారి అన్నారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క తో పాటు గద్దర్ కు ఇచ్చిన చివరి వినతి పత్రం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేయాలని ఇచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం దగ్గర పడుతున్న ఇప్పటివరకు పూర్తిగా నిధులు కేటాయించలేదని, పాలమూరు ఎత్తిపోతల పథకం కంటే ముందుగా షాద్ నగర్ ఎత్తిపోతల పథకంగా పేరు ఉందని మరోసారి పాలమూరు ఎమ్మెల్యేలు నీళ్ల విషయంలో మోసపోవద్దని అన్నారు. ఈ సమావేశంలో కే. రవీంద్రనాథ్, మందారం నరసింహులు, వి. రామా రావు, తిరుమలయ్య, అర్జునప్ప, జైపాల్ రెడ్డి, ఖాజా షబ్బీర్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ గురుకుల బాలుర పాఠశాలను ఎక్కడికి తరలించవద్దు

● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

**తొలి అక్షరం/కొందుర్గు,సెప్టెంబర్ 01:** షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను కొందరు నాయకులు అదే విద్య వ్యవస్థలో ఉన్న స్వార్థపరులు కొన్ని చిన్న చిన్న విషయాలను సృష్టించి వాటినీ బూచిగా చూపించి కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలను వాళ్లకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలకు తరలించే కుట్ర జరుగుతున్నందున ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను కొందుర్గు మండలం కేంద్రం నుంచి తరలిస్తే విద్యార్థులు మానసిక వేదనకు గురై విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తును మరియు వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు కలవకుండా కొందుర్గు మండల కేంద్రంలో కొనసాగేటట్లుగా తమరు విద్యాశాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా తమరికి వేడుకుంటున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.సింగపాగ జంగయ్య, రమేష్, మల్లేష్, శ్రీనివాస్, యాదయ్య,ఉన్నారు.



# యూరియా కోసం జాతీయ రహదారిపై రైతుల బైఠాయింపు



**తొలి అక్షరం/నర్సింహులపేట, సెప్టెంబర్01:** యూరియా కోసం రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్ద నాగారం స్టేజి వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం యూరియా కోసం రైతులు ధర్నా చేశారు.రెండు రోజుల క్రితం శనివారం మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,ఎస్ మాలోత్ సురేష్ ఆధ్వర్యంలో గొడవలు లేకుండా 770 మంది రైతులకు కూపన్లు రాశారు.దీనికి గాను సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రానికి 900 బస్తాలు,మరియు ఓ ప్రైవేట్ డీలర్ కు 370 బస్తాల యూరియా వచ్చింది.ఈ విషయం తెలుసుకున్న మండలంలోని రైతులు సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద చేరుకొని బారులు తీరారు.యూరియా కోసం వచ్చిన రైతులందరికీ యూరియా దొరకకపోవడంతో పెద్ద నాగారం స్టేజీ వద్ద వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై రైతులు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. రైతులందరికీ సరిపడా యూరియాని వెంటనే అందించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్ రైతుల వద్దకు వెళ్లి యూరియా వస్తుందని రైతులకు నచ్చజెప్పడంతో ధర్నాని విరమించారు.రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ధర్నాలో కూర్చున్నారు.ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వలన యూరియా కొరత ఏర్పడిందని వారన్నారు.

# షాద్ నగర్ నుండి దేవునిపల్లి గ్రామానికి బస్సు పునః ప్రారంభం

● బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆయా గ్రామాల గ్రామస్తులు






**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 01:** చెంబెడు నీళ్లతో అభిషేకం చేస్తే అనుగ్రహిస్తాడు ఆ శంకరుడు... సమస్య ఉందని చెబితే వెంటనే పరిష్కరిస్తాడు ఈ వీర్లపల్లి శంకరుడు. ప్రతి ఊరికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని ఎన్నోసార్లు అధికారులతో సమావేశమై ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన ప్రయత్నాలు అన్నీ మనకు తెలిసినవే. అదే రకంగా ఈరోజు షాద్ నగర్ నుండి దేవునిపల్లి గ్రామానికి బస్సును పునః ప్రారంభించారు. ఇంతకుముందు కరోనా సమయంలో దేవునిపల్లి గ్రామానికి అధికారులు బస్సు సౌకర్యం నిలిపివేయడంతో ఆయా గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వారందరూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సమస్య విన్నవించడంతో వెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను సంప్రదించి దేవునిపల్లి గ్రామానికి బస్సును తిరిగి ప్రారంభింపజేశారు. ఈ బస్సు షాద్ నగర్ నుండి బయలుదేరి శ్రీరంగాపూర్, చిన్న ఎల్కిచర్ల, పుల్లప్ప గూడ, అయోధ్యపూర్ తాండ తదితర గ్రామాల గుండా దేవునిపల్లికి చేరుకుంటుందని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండుసార్లు బస్సు సౌకర్యం ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు . బస్సు సౌకర్యం తిరిగి ప్రారంభం కావడం పట్ల విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మంగులాల్ నాయక్ పురుషోత్తం రెడ్డి, శివ, సాయిలు, నర్సింలు, అరుణ్ కుమార్, శ్రీకాంత్, సునీల్, నరసింహ, జాంగిర్, బసప్ప, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ (కొత్త పెన్షన్)పై నిరసన తెలిపిన రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు




**తొలి అక్షరం/ రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01:** సీపీస్ (కాంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం) ప్రభుత్వ ఉద్యోగులకు షరాఘాతమని తెలిపిన డిగ్రీ కళాశాల అధ్యాపకుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి.ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి దాదాపు 30 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన తర్వాత ఒక ఉద్యోగికి జీవన వ్యయానికి సరిపడా పెన్షన్ లేకపోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. లక్షల మంది ఉద్యోగులకు రిటర్మెంట్ తర్వాత ఆత్మవిశ్వాసంతో జీవించే అవకాశం లేకుండా చేస్తుందని ఈ సిపిఎస్ పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. 2004 సెప్టెంబర్ తర్వాత ఉద్యోగంలో జాయిన్ అయిన ఏ ఉద్యోగి కైనా పెన్షన్ లేకుండా తన జీతంలో 10% కోత విధించి ప్రభుత్వం అంతే శాతం తన ఖాతాలో జమ చేసి రిటైర్డ్ అయిన తర్వాత అందులోంచి కొంత కొంత పెన్షన్ గా ఉద్యోగికి అందించాలనేది నూతన పెన్షన్ విధానంలోని ముఖ్య అంశం. దీని ద్వారా దేశవ్యాప్తంగా లక్షల మంది ఎంతో కష్టపడి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగానికి ఎంపికైన తర్వాత పెన్షన్ రాదు అన్న విషయమే అత్యంత బాధాకరం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు దేశవ్యాప్తంగా పాత పెన్షన్ పునరుద్ధరించాలని కొత్త పెన్షన్ వద్దని వారి వారి ఉద్యోగ సంస్థల్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగస్తుల ఆవేదనను అర్థం చేసుకొని పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగులకు మేలు చేకూర్చాలని పేర్కొనడం జరిగింది. ఇందులో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ భాను ప్రకాష్. రసాయన శాస్త్రం అధ్యాపకురాలు దుర్గా భవాని పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**తొలి అక్షరం/పావన్నపేట సెప్టెంబర్ 1:** ఇటీవల వరదల్లో పంట నష్టోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఇటీవల మరణించిన నాగ్సన్ పల్లి మాజీ సర్పంచ్ భూదేవి కుటుంబీకులను సోమవారం పరామర్శించారు. కాంగ్రెస్ యువనాయకులు భరత్గౌడ్,నర్సింలు గౌడ్లకు తన సానుభూతి తెలిపారు.అనంతరం గాంధర్ పల్లిలో మునిగి పోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతు మున్నెన్నడు లేని రీతిలో వచ్చిన వరదలతో ప్రతి గ్రామంలో వంట నష్టం జరిగిందన్నారు. నిన్న మొన్నటి వరకు వరదల్లో ఉన్న మనుషులను రక్షించడానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు నష్టపోయిన వంటలు,రోడ్లు, విద్యుత్ సరఫరా మీద దృష్టి పెట్టి వారికి న్యాయం చేస్తామన్నారు. ప్రతిపక్ష నాయకులు, ప్రెస్ మీట్లు పెట్టి రైతులను రెచ్చగొట్ట వద్దని సూచించారు. మండలంలో 40 శాతం వంట నష్టం జరిగిందన్నారు. కుర్తివాడలో సుమారు 800 ఎకరాల వంట నీటమునిగినట్టు తెలిసిందన్నారు. ఆయన వెంట కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , పార్టీ అధ్యక్షుడు గోవింద్ నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, మొల్సాబ్,నాయకులు నరేందర్ గౌడ్, ఖాలీం, ఆకుల శ్రీనివాస్, గౌస్, తదితరులు ఉన్నారు

# ఫుట్ బాల్ క్రీడల్లో ప్రతిభ

- ఖుషి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 1:** మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యూనిట్ స్పోర్ట్స్ అసోసియేషన్ మాస్టారు ఫుట్ బాల్ 2025 స్కూల్ స్పోర్ట్స్ గ్లోబల్ ఎర్రంజి స్కూల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఫుట్ బాల్ గేమ్స్ కండక్ట్ చేయడం జరిగింది.ఈ గేమ్ లో మహబూబాబాద్ జిల్లా నుండి ఖుషి పబ్లిక్ స్కూల్ అండర్ 12 క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.అక్కడ13 టీం లతో హోరా హోరిగా జరిగిన మ్యాచ్లో ఖుషి పబ్లిక్ స్కూల్ సెకండ్ ప్రైజ్ రావడంతో క్రీడలో విద్యార్థులను ఖుషి పబ్లిక్ స్కూల్ చైర్మన్ సుమన్, డైరెక్టర్ మంజుల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ధర్నా

**కాలేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా నేడు కురవిలో ధర్నా...భారాస జిల్లా అధ్యక్షులు...మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు...కవిత మాలోత్...**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 1:** మంగళవారం ఉదయం 10:30గంటలకు ధర్నా కార్యక్రమం కలదు.ఇట్టి ధర్నా కార్యక్రమానికి భారాస జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ మాలోత్ కవిత ,మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ముఖ్య నాయకులు విచ్చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు,అనుభంద సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.






## ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమా నుంచి
# సరికొత్త పోస్టర్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు (సెప్టెంబరు 2) సందర్భంగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘ఉస్తాద్ భగత్ సింగ్’ నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ప్రత్యేక పోస్టర్‌తో పాటు తన అభిమాన హీరోకు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ హరీశ్ శంకర్ ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. “పుట్టినరోజు శుభాకాంక్షలు.. నా సోదరుడు, నా స్ఫూర్తి, నా హీరో.. ఒకే ఒక్క పవర్ స్టార్ పవన్ కల్యాణ్” అంటూ ట్వీట్ చేశారు. దీనికి జతగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌కు, “ఆయన్ను నేను ఇలా చూడాలనుకుంటున్నాను.. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా” అని క్యాప్షన్ జోడించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ‘గబ్బర్ సింగ్’ వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ‘ఉస్తాద్ భగత్ సింగ్’పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. తాజా పోస్టర్‌లో పవన్ కల్యాణ్ లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. పుట్టినరోజున అభిమాన హీరో సినిమా నుంచి వచ్చిన ఈ అప్‌డేట్‌తో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

# గామా పురస్కారాలు...
# బెస్ట్ యాక్టర్ గా అల్లు అర్జున్

## దుబాయ్‌లో గామా అవార్డ్స్ 2025 ఘనంగా నిర్వహణ

### “పుష్ప 2” సినిమాకు నాలుగు ప్రధాన విభాగాల్లో అవార్డులు
### ఉత్తమ దర్శకుడుగా సుకుమార్ కు అవార్డు



టాలీవుడ్‌కు ప్రత్యేక గౌరవాన్ని తెచ్చే గామా 2025 వేడుక ఈ సంవత్సరం ఎంతో ఘనంగా జరిగింది. కెయిన్ ఫ్రా ప్రాపర్టీస్ అండ్ వైభవ్ జ్యువెలర్స్ సమర్పణలో దుబాయిలోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో ఈ 5వ ఎడిషన్ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అనేకమంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు. ఈ సంవత్సరం గామా అవార్డ్స్‌లో “పుష్ప 2: ది రూల్” సినిమా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రం ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీత దర్శకుడు సహా నాలుగు ప్రధాన అవార్డులను సొంతం చేసుకుంది.

“పుష్ప 2”లో తన అద్భుత నటనకుగాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. దర్శకుడు సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా అవార్డును అందుకున్నారు. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినందుకు ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డును పొందారు.

**గామా అవార్డు గ్రహీతలు:**

గామా ఉత్తమ చిత్రం 2024 పుష్ప 2 ది రూల్ (మైత్రీ మూవీ మేకర్స్, యలమంచిలి రవి, నవీన్ యెర్నేని)
ఉత్తమ నటుడు అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ దర్శకుడు సుకుమార్ (పుష్ప 2)
ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప 2)
ఉత్తమ నిర్మాతలు అశ్వినీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ (కల్కి 2898%ూణ)

**సంగీత విభాగాల్లో గెలుచుకున్న వారు:**

నేపథ్య గాయకుడు (పురుషులు) అనురాగ్ కులకర్ణి (గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి)
నేపథ్య గాయని (మహిళలు) మంగ్లీ (ఫ్యామిలీ స్టార్)
గీత రచయిత రామజోగయ్య శాస్త్రి (దేవర)

**ప్రత్యేక పురస్కారాలు:**

జీవిత సాఫల్య పురస్కారం అశ్వినీ దత్
గ్లోబల్ కమెడియన్ అవార్డు బ్రహ్మానందం
ఫ్యాన్స్ ఫేవరెట్ స్టార్ ఊర్వశీ రౌటెలా
ప్రామిసింగ్ యాక్టర్ సత్యదేవ్ (జీబ్రా)


**రైజింగ్ టాలెంట్ గుర్తింపు:**

ఉత్తమ డెబ్యూ దర్శకుడు యదు వంశీ (కమిటీ కుర్రాళ్ళు)
ఉత్తమ డెబ్యూ నటి (ఫిమేల్) నయన్ సారిక (ఆయ్, క)
ప్రామిసింగ్ యంగ్ యాక్టర్స్ రోషన్, శ్రీదేవి, మానస వారణాశి

ఈ కార్యక్రమానికి ఏ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్, కోటి వంటి ప్రముఖులు జ్యూరీ చైర్‌పర్సన్స్‌గా వ్యవహరించడం విశేషం.


గామా అవార్డ్స్ ద్వారా కొత్త టాలెంట్‌కు గుర్తింపు లభించడమే కాకుండా, టాలీవుడ్ స్థాయి అంతర్జాతీయంగా మరింత పెరుగుతోందనడానికి ఈ వేడుక ఒక సూచనగా నిలిచింది.

## మళ్లీ వైరల్
## అవుతున్న అదితి రావు వివాదాస్పద వ్యాఖ్యలు



సోషల్ మీడియాలో ఎప్పుడు ఎలాంటి వీడియోలు వైరల్ అవుతాయో ఊహించడం కష్టం. కొన్ని సార్లు సెలబ్రిటీలు చిన్న విషయాన్ని గురించి మాట్లాడినా ఆ వ్యాఖ్యలు వైరల్ అవుతాయి. ఎలాంటి వివాదం లేకున్నా కూడా కొన్ని సార్లు ఆ వ్యాఖ్యలను వివాదాస్పదం చేసే విధంగా వైరల్ అవుతాయి. ఎంతో మంది హీరోలు, హీరోయిన్స్ పొరపాటున అన్న మాటలు వైరల్ అయ్యాయి. కొన్ని సార్లు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిన సందర్భం కూడా వస్తుంది. ఎంతో మంది హీరోలు హీరోయిన్స్ సోషల్ మీడియా ద్వారా ఏదో ఒక వ్యాఖ్య కారణంగా వైరల్ కావడం అనేది మనం చూస్తూనే ఉంటాం. అయితే వారు చేసిన వ్యాఖ్యలు నెలలు దాటిన తర్వాత వైరల్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదితి రావు హైదరి విషయంలో ఇలాగే జరుగుతోంది. మర్డర్ 3 ప్రమోషన్‌లో.. 2013లో వచ్చిన మర్డర్ 3 సినిమా సమయంలో అదితి రావు హైదరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు ఆ వ్యాఖ్యలు ఎందుకు వెలుగులోకి వచ్చాయి అని ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో సోషల్ మీడియా ఈ స్థాయిలో లేదని చెప్పాలి. అందుకే అప్పుడు అదితి చేసిన వ్యాఖ్యల ఇంపాక్ట్ ఎక్కువ లేదు. కానీ ఇప్పుడు మాత్రం ఆ వ్యాఖ్యలను చాలా మంది సీరియస్‌గా తీసుకుంటున్నారు. కొందరు ఆ వ్యాఖ్యలపై సానుకూలంగా స్పందిస్తూ ఉంటే, కొందరు మాత్రం అదితి యొక్క అహంకారపు వ్యాఖ్యలు అంటూ విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి చాలా రకాలుగా అదితి రావు హైదరి వ్యాఖ్యలను ట్రోల్ చేసిన వారు ఉన్నారు.

# అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!



ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది. ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని.. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు. ఐతే దాన్ని అనుష్క తనని మళ్లీ నవ్వేలా చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ఆ వీడియో పోస్ట్ చేసింది. ఈ వారం ఓటీటీలో సందడి చేయబోయే సినిమాలు, సిరీస్లు! సో ఘాటి కోసం అనుష్క అలా ఒక పోస్ట్ పెట్టింది. ఐతే అనుష్క ఘాటి ప్రమోషన్స్ లో భాగంగా రానాతో ఒక ఆడియో చాట్ చేసింది. రానాతో సినిమాకు సంబందించిన విషయాలు పంచుకుంది. ఐతే వీడియో రూపంలో కాదు అది కేవలం ఆడియో ద్వారానే. ప్రస్తుతం అది కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# రామ్ గోపాల్ వర్మ ఒక సైతాన్: జగపతిబాబు



తెలుగు సినీ పరిశ్రమలోని ఇద్దరు సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా ఒకే వేదికపై సందడి చేశారు. విలక్షణ నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ‘జయమ్ము నిశ్చయమ్మురా’ టాక్ షోకు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకరిని ‘డెవిల్’, మరొకరిని ‘యానిమల్’ అంటూ జగపతి బాబు చేసిన వ్యాఖ్యలు ఈ షోపై అంచనాలను పెంచుతున్నాయి. షోలోకి రామ్ గోపాల్ వర్మను ఆహ్వానిస్తూ, “అందరికీ ఆయన ఆర్జీవీ అయితే, నాకు మాత్రం సైతాన్” అంటూ జగపతి బాబు పరిచయం చేయడం అందరినీ ఆకట్టుకుంది. దీనికి వర్మ నవ్వుతూ స్పందించారు. “ప్రేక్షకుల కోసం ఎప్పుడు సినిమా తీస్తారు?” అని జగపతి బాబు ప్రశ్నించగా, “నా జీవితంలో నేను నేర్చుకున్నది ఒక్కటే.. ఏం చెప్పినా ఎవరూ వినరు” అంటూ ఆర్జీవీ తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

ఆ తర్వాత షోలోకి సందీప్ రెడ్డి వంగాను ఆహ్వానించిన జగపతి బాబు, ఆయనకు బహుమతిగా ఒక వోడ్కా బాటిల్‌ను అందించారు. ఇది చూసిన ఆర్జీవీ, “నాకెందుకు ఇవ్వలేదు? సందీప్ పెద్ద డైరెక్టర్... నేను కాదు అని ఇవ్వలేదా?” అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. దీనిపై జగపతి బాబు స్పందిస్తూ, “మీ ఇద్దరినీ చూస్తుంటే ఒక డెవిల్, ఒక యానిమల్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూస్తున్నట్లు ఉంది” అని అనడంతో నవ్వులు పూశాయి. సంభాషణ మధ్యలో, “మనం ఇద్దరం క్లాస్‌మేట్స్ అయితే ఎలా ఉంటుంది?” అని సందీప్ రెడ్డి అడగ్గా, “అలా అయితే మనలో ఎవరో ఒకరు అమ్మాయిగా పుట్టాలి” అని ఆర్జీవీ వెంటనే కౌంటర్ ఇచ్చారు. ఇలా ఆద్యంతం ఫన్నీగా, ఆసక్తికరంగా సాగిన ఈ ప్రోమో, పూర్తి ఎపిసోడ్‌పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది. త్వరలోనే ఈ పూర్తి ఎపిసోడ్ ప్రసారం కానుంది.